# ఆర్‌టీఐహెచ్‌లో ఫ్యాకల్టీ అంబాసిడర్‌లకు శిక్షణ

విజయవాడ, పెన్ పవర్, జులై, 07, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "ఒక కుటుంబం--ఒక పారిశ్రామికవేత్త దార్శనికతలో భాగంగా విజయవాడలోని ఎనికేపాడులో ఉన్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) తన ప్రధాన కార్యక్రమమైన ఇన్నో-ట్రైబ్ కింద ఫ్యాకల్టీ అంబాసిడర్‌లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. రాష్ట్రంలోని కళాశాలల్లో ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, వ్యవస్థాపకత సంస్కృతిని బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ఈ శిక్షణలో ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, ఏలూరు జిల్లాలకు చెందిన వివిధ కళాశాలల నుంచి 40 మంది ఫ్యాకల్టీ అంబాసిడర్లు పాల్గొన్నారు. వీరికి ఇన్నోవేషన్ ఎకోసిస్టమ్, స్టార్టప్‌ల అభివృద్ధి, ఇంక్యుబేషన్ వ్యవస్థపై సమగ్ర అవగాహన కల్పించారు. శిక్షణ అనంతరం ఆయా కళాశాలల్లో నోడల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్‌గా వ్యవహరిస్తూ ఇన్నోవేషన్ సెల్‌ల ఏర్పాటు, విద్యార్థుల్లో వ్యవస్థాపకతను ప్రోత్సహించడం, ఇంక్యుబేషన్ అవకాశాలను విస్తరించడం వంటి బాధ్యతలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆర్‌టీఐహెచ్, కళాశాలల మధ్య 16 డిక్లరేషన్లు, అవగాహన ఒప్పందాలు (ఎం ఓ యూ లు) కుదిరాయి. ఈ భాగస్వామ్యంతో ప్రతి కళాశాల ఒక సంవత్సరం వ్యవధిలో 200 నుంచి 400 మంది విద్యార్థి ఆవిష్కర్తలు, స్టార్టప్ వ్యవస్థాపకులకు మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, ఇంక్యుబేషన్ మద్దతు అందించనుంది. రాష్ట్రవ్యాప్తంగా బలోపేతమైన స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను నిర్మించడంలో ఈ కార్యక్రమం కీలకంగా నిలవనుంది. ఈ సందర్భంగా డా. దొనేపూడి రవితేజ (హెడ్--ఇంక్యుబేషన్ ఌ సీఈవో (ఎఫ్ఏసీ), ర్ టి ఐ



హెచ్--విజయవాడ), డా. రామకాంత్ (సీఈవో, ACIC KL స్టార్టప్స్ ఫౌండేషన్ / ఏ ఐ ఎం ), డా. మహేష్ (గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల) ప్రసంగించారు. శిక్షణలో ఇంక్యుబేషన్ వ్యవస్థపై అవగాహన, సమస్యల గుర్తింపు, ఐడియేషన్, డిజైన్ థింకింగ్, ఆవిష్కరణలను స్టార్టప్‌లుగా తీర్చిదిద్దే విధానాలులిలి వంటి అంశాలపై నిపుణులు సవివరంగా చర్చించారు. ఈ శిక్షణ పొందిన ఫ్యాకల్టీ అంబాసిడర్లు రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో ఇన్నోవేషన్, స్టార్టప్‌లు, వ్యవస్థాపకత సంస్కృతిని విస్తృతంగా ప్రోత్సహిస్తూ, యువతను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ కల్పనదారులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించనున్నారు.

# మహిళల సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎమ్మెల్యే గళ్లా మాధవి





గుంటూరు, పెన్ పవర్, జులై, 07, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి మహిళల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతుల కల్పన, పెన్షన్లు తదితర అంశాలకు సంబంధించిన పలు వినతిపత్రాలను మహిళలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకువచ్చారు. అదే విధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఒక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న దండమూడి శ్రేయ అనే విద్యార్థినికి ఏడాది పాటు అవసరమయ్యే విద్యా పుస్తకాలను తెలుగు మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీల సహకారంతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ విద్యకు అవసరమైన ప్రోత్సాహం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. అలాగే నల్లచెరువు ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు టీడీపీ ప్రభుత్వ హయాంలో కుట్టు మిషన్ శిక్షణ పొందామని, తమకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మహిళల ఆర్థిక సాధికారతకు అవసరమైన అవకాశాలను పరిశీలించి సంబంధిత సంస్థలతో చర్చించి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు.

# మిత్ర ధర్మాన్ని పాటిస్తూనే, టీడీపీ శ్రేణులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ప్రత్తిపాటి

## యువనేత లోకేశ్, అధినేత చంద్రబాబు పార్టీ శ్రేణుల అభిప్రాయాలు, ఆలోచనలకు అనుగుణంగా రాబోయే రోజుల్లో పార్టీని సంస్కరించబోతున్నారు.

## అనపర్తి నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో రాజమహేంద్రవరం పార్లమెంట్ కోఆర్డినేటర్ ప్రత్తిపాటి





చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 07 : చిలకలూరిపేట : వచ్చే మూడేళ్లలో పార్టీ శ్రేణులు అభిప్రాయాలు, ఆలోచనలకు అనుగుణంగా టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్, అధినేత చంద్రబాబులు పార్టీని సంస్కరించబోతున్నారని, యువరక్తం, అనుభవాల కలబోతతో పార్టీ మరింత బలపడుతుందని రాజమహేంద్రవరం పార్లమెంట్ టీడీపీ కో ఆర్డినేటర్, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

మంగళవారం ఆయన రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని అనపర్తి నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో సమావేశమయ్యారు. మంత్రి నిమ్మల రామానాయుడు, పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి, ప్రత్తిపాటిలతో కూడిన త్రిసభ్య కమిటీ అనపర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఎంపికపై శ్రేణుల అభిప్రాయాలు, ఆలోచనలు స్వీకరించింది. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రత్తిపాటి మాట్లాడారు.

దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని సంక్షేమం, అభివృద్ధిని మన నాయకుడు చంద్రబాబు ఈ రెండేళ్లలో రాష్ట్రానికి అందించారని, కూటమి ప్రభుత్వం తప్ప మరే పార్టీకి అధికార అవకాశం లేకుండా చేయాల్సిన బాధ్యత మూడు ప్రధాన పార్టీలపై ఉందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ముఖ్యంగా టీడీపీ శ్రేణులు ప్రభుత్వం ఈ రెండేళ్లలో సాధించిన తిరుగులేని విజయాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మిత్ర పక్షాలను సమన్వయం చేసుకునే సందర్భంలో అవసరమైతే టీడీపీ శ్రేణులు ఒక అడుగు తగ్గినా తప్పులేదన్నారు. మిత్రధర్మాన్ని పాటించడంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు.

ఓర్పు, సంయమనం, క్రమశిక్షణతో పనిచేసేవారికి తప్పకుండా మంచి గుర్తింపు...

ఎన్నో ధనిక రాష్ట్రాలకు సాధ్యం కాని ప్రజా సంక్షేమం, అభివృద్ధిని మన కూటమి ప్రభుత్వం, మన నాయకుడు చంద్రబాబు రెండేళ్లలో సాధించారని, ఈ విజయం వెనుక పార్టీ శ్రేణుల త్యాగాలు, కృషి ఉన్నాయని ప్రత్తిపాటి తెలిపారు. పార్టీ శ్రేణులు ఎవరూ అసంతృప్తికి గురికావాల్సిన పనిలేదని, ఓర్పు... సంయమనం.. క్రమశిక్షణతో పనిచేసే వారికి కాస్త ఆలస్యంగా అయినా తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. అనపర్తి శ్రేణులు అందించిన విలువైన సూచనలు, సలహాలను బుధవారం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని, అదినాయకుడి నిర్ణయాన్ని, భవిష్యత్ లక్ష్యాల ఆలోచనల్ని అందరూ గౌరవించాలని ప్రత్తిపాటి సూచించారు. అనపర్తి నియోజకవర్గంలో టీడీపీ బలోపేతానికి పార్టీ శ్రేణులు ఐకమత్యంగా, అంకితభావంతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు. అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో వారి తండ్రి నల్లమిల్లి మూలారెడ్డితో తనకు మంచి అనుబంధం ఉందన్న ప్రత్తిపాటి, నేడు రామకృష్ణారెడ్డి కుమారుడు మనోజ్ రెడ్డి టీడీపీ బలోపేతానికి చేస్తున్న కృషి నిజంగా అభినందనీయమన్నారు.

# అన్నదాతలతో అభివృద్ధి ప్రణాళికలు!

కుప్పం,పెన్ పవర్, జూలై7 ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదివారం ఉదయం కడపల్లెలోని స్వగృహంలో స్వగృహంలో విలేకరులతో చిట్‌చాట్ చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు వెలుపలకు వచ్చిన ఆయన శాంతిపురం చేరుకుని ఈసీ కోళ్ల ఫారమ్ ప్రారంభించారు. తిరిగొచ్చే సమయంలో పార్టీ సామాన్య కార్యకర్త చెంగాచారి ఇంటికి వెళ్లి క్షేమ సమాచారాలు అడిగారు. కడపల్లె పంచాయతీలో పార్టీ శ్రేణులతో సమావేశమయ్యారు. ఆపైన పక్కనే జరిగిన పీ-4 సమావేశానికి హాజరయ్యారు. బంగారు కుటుంబాలు, వారిని దత్తత తీసుకున్న కంపెనీ ప్రతినిధులతో ముఖాముఖి జరిపారు. ఆ సమీపంలోనే నియోజకవర్గ రైతులతో సమావేశమయ్యారు. కుప్పం వ్యవసాయరంగ అభివృద్ధికి వేస్తున్న ప్రణాళికల గురించి వివరించారు. కుప్పం ఉద్యాన ఉత్పత్తులకు పొరుగు రాష్ట్రాలలోని సిటీలలో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమల రాకతో కుప్పం రైతు జీవనం సుఖవంతమవుతుందని వివరించారు. రాత్రి నియోజకవర్గ ఉద్యోగులతో సీఎం చంద్రబాబు సమావేశమై అభివృద్ధిపై సమీక్షించారు. స్వర్ణ కుప్పం సాధనకు ప్రణాళికల తయారీ, ప్రజలతో వ్యవహరించాల్సిన పద్ధతి తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఆ తర్వాత నాలుగు మండలాలు, కుప్పం మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలతో చంద్రబాబు సమావేశమయ్యారు. పార్టీలో వారి పనితీరు, పార్టీ ఉన్నతికి తీసుకోవాల్సిన చర్యల గురించి దిశానిర్దేశం చేశారు. ఇటీవల వివాహాలైన నూతన జంటలను తన స్వగృహంలో చంద్రబాబు ఆశీర్వదించారు.

# పెన్ పవర్

## సెంట్రల్ ఆంధ్ర

కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# చిన్నారుల చదువుకు ఆధార్‌తో ఆధారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, జులై, 07, విజయవాడ పెజ్జోనిపేటకు చెందిన అక్కాచెల్లెళ్లు అన్షిత, అన్విత తల్లిదండ్రులు వేర్వేరుగా ఉండటంతో వారి సంరక్షణ బాధ్యతను అమ్మమ్మ చూస్తున్నారు. ఇటీవల చిన్నారులు అమ్మమ్మతో కలిసి కలెక్టరేట్‌లో ప్రజా స్నేహపూర్వక పీజీఆర్ఎస్ సందర్భంగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలిసి తమకు ఆధార్ కార్డులు లేవని.. ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై వెంటనే స్పందించిన కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ సూచనతో డీఈవో ఎల్.చంద్రకళ చిన్నారుల ఇంటికెళ్లి వారి స్థితిగతులను తెలుసుకొని బాప్జిస్ట్‌పాలెం ఎంసీపీఎస్ పాఠశాలలో చేర్పించారు. ఇదిలా ఉ ంటూనే మరోవైపు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారి ప్రత్యేక చొరవతో ఆధార్ కార్డులు వచ్చేలా చేశారు. ఈ కార్డులతో



పాటు యూనిఫాం, పుస్తకాలను సోమవారం పీజీఆర్ఎస్ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ చిన్నారులకు అందించారు. దీనిపై చిన్నారుల అమ్మమ్మ ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యపై వెంటనే స్పందించి మంచి మనసు చాటుకున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా సమన్వయ అధికారి కె వి ఎస్ ఆర్ రవికుమార్ పాల్గొన్నారు.

# అద్దేపల్లి ఎస్టీ కాలనీలో ఇంటింటి ధర్మ ప్రచారం


భట్టిప్రోలు, పెన్ పవర్ (జులై,07) జులై 1వ తేదీ నుండి15తేది వరకు జరుగుతున్న ఇంటింటి ధర్మ ప్రచారం టీటీడీ శ్రీ వాణి ట్రస్ట్ ఆఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన అద్దేపల్లి రామాంజనేయ నగర్ ఎస్టీ కాలనీలో శ్రీ రామాలయం గుడి కమిటీ సభ్యులను కలుపుకొని ఇంటింటి ధర్మ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సంస్కృతి ప్రముఖ్ పి సత్యనారాయణ మాట్లాడుతూ కులభేదాలు లేని హిందూ ధర్మ సమాజ నిర్మాణానికి సంత్ రవిదాస్, ముమ్మడివరం బాలయోగి లను ఆదర్శంగా తీసుకోవాలని వారు సమాజంలోని అట్టడుగుట్ట వర్గాల జన్మించి యోగులుగా మారి హిందూ ధర్మంలోనున్న రుగ్మతలను తొలగించి హిందూ ధర్మ అభివృద్ధికి జీవితాంతం కృషిచేసి యోగులుగా గురువులుగా అనేకమంది చేత పూజింపబడ్డారని




తెలియజేశారు. హిందూ ధర్మం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తూ ఇంటింటికి కరపత్రాలు ఇచ్చి ధర్మ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో,జిల్లా ధర్మ ప్రచారక్ జె. హేమశంకరరావు, మండల కన్వీనర్ వి.శ్రీనివాసరావు ఖండ్ ధర్మ ప్రచారక్ సి హెచ్ మురళీకృష్ణ అర్చకులు సూరిబాబు, బాలవికాస్ మాతాజీ వి .అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వాహనాలనుసకాలంలో పంపిణీ చేయని దివ్యాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్/జిల్లా మేనేజర్ పై చర్యలు షేక్. కాలేషా

గుంటూరు, పెన్ పవర్, జులై, 07, ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల సహాయ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ మట్లే వేణుగోపాల రెడ్డి ని కలిసి ఆంధ్రప్రదేశ్ లో అర్హులైన దివ్యాంగులకు త్రిచక్ర మోటార్ వాహనాలను సకాలంలో పంపిణీ చేయని దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్/జిల్లా మేనేజర్ లపై విచారించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తుంటే అవి సకాలంలో అందకుండా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులే కాలయాపన చేస్తున్నారు. ఇది తెలిసి కూడా ఉన్నతాధికారులు మౌనంగా ఉంటున్నారు దీనివల్ల దివ్యాంగుల ఆత్మగౌరవం దెబ్బతింటుంది దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం విచారించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము. కొన్ని నెలల క్రితం అర్హులైన దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయమని ఆదేశాలు జారీ చేసింది కానీ అవి సకాలంలో పంపిణీ చేయకపోవడంతో ఎండకు ఎండి, వానకు తడిసి దివ్యాంగులకు ఇచ్చే సమయానికి రిపేర్లు చేపించుకోవటానికి దివ్యాంగులకు ఆర్థిక భారాన్ని మోపినట్లు ఉంటుంది. ఇప్పటికే ఈ విషయాన్ని ప్రముఖ దినపత్రికలు ప్రచురిస్తున్న ఉన్నతాధికారులు మాత్రం చూసి చూడనట్టుగా ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు ఇప్పటికే ఈ విషయాన్ని చైర్మన్ దృష్టికి కూడా తీసుకువచ్చాము మరొకసారి తమరికి కూడా



తెలియపరుచుకుంటున్నాము వాతావరణ పరిస్థితులు మారిన దృష్ట్యా వెంటనే త్రిచక్ర మోటార్ వాహనాలను పంపింది చేపించవలసినదిగా కోరుకుంటున్నాము ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చి దివ్యంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న అధికారులపై వెంటనే దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరటం జరిగింది ప్రముఖ దినపత్రికలలో వచ్చిన కథనాలను కూడా చూపించడం జరిగింది. గుంటూరు జిల్లా అధ్యక్షులు ధూపాటి రమణయ్య, రవితేజ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు...

# లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి రూ.40లక్షలు మంజూరు

## మాచర్ల శాసనసభ్యులు జూలకంటి ఆధ్వర్యంలో నూతన దేవాలయాలు అభివృద్ధి

పెన్ పవర్ కారంపూడి జులై 7:-- తిరుమల తిరపతి దేవస్థానం శ్రీవారి ట్రస్ట్ సేవ ఆధ్వర్యంలో కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలోని పొట్టి శ్రీరాములు (వడియరాజులు బీసీ) కాలనీలో 30సెంట్లులో నిర్మించనున్న లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నూతన నిర్మాణానికి రూ. 40 లక్షలు మంజూరైనట్లు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామాలలో నూతన దేవాలయాలు నిర్మాణాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ ఎంతగానో సాయం అందిస్తుందని అయన అన్నారు.. తమ ముందు చూపుతో మాచర్ల నియోజకవర్గంలో నూతనంగా ఆరు దేవాలయాల నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ సేవలో భాగంగా నూతన నిర్మాణానికి అన్ని పర్మిషన్లను మంజూరు చేయించిన ఘనత శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డికే దక్కిందని రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి.పుల్లయ్య అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ రూపురేఖలను మార్చేసిన ఘనత జూలకంటి బ్రహ్మానంద రెడ్డిదే అని అన్నారు. రానున్న గత మూడు సంవత్సరాల్లో కూడా అనేక అభివృద్ధి పనులకు ముందు అంచనాలతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఇప్పటికే తీసుకెళ్లడం జరిగిందని ఆయన అన్నారు. మాచర్ల నియోజకవర్గం గతంలో అభివృద్ధి లేక పల్నాడు జిల్లాలో మాచర్ల నియోజకవర్గం వెనకబడింది. అలాంటి వెనకబడిన మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలోకి తీసుకెళ్లేందుకు శ్రీకారం చుట్టారని పంగులూరి పుల్లయ్య అన్నారు. అలాగే నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో.. మాచర్ల శాసనసభ్యులు



జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో వెల్దుర్తి,దుర్గి, కారంపూడి మండల ప్రజల కల వరికిపూడిశెలతో రైతుల పంటలకు నీళ్ల అందించే విధంగా కృషి చేస్తున్నారూనీ ఆయన గుర్తు చేశారు.

# టీడీపీలో చేరిన మాజీ వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ సిరాజ్

చిలకలూరిపేట , పెన్ పవర్, జూలై 07 : చిలకలూరిపేట : పల్నాడు జిల్లా వైసీపీ విద్యార్థి విభాగం మాజీ అధ్యక్షుడు సయ్యద్ సిరాజ్ తన అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ, గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితుడినై తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిందని, పలువురు పారిశ్రామిక సంస్థలు ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులతో వస్తున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజలకు అందిస్తోందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు నాయకత్వంలో పనిచేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని సయ్యద్ సిరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సయ్యద్ సిరాజ్ అనుచరులు పాల్గొన్నారు.



# కూతురు ప్రేమ వివాహంతో తండ్రి ఆత్మహత్య

చిలకలూరిపేట రూరల్ , పెన్ పవర్, జూలై 07 : నాదెండ్ల : గణపవరం గ్రామానికి చెందిన చికెన్ షాపు నిర్వాహకుడు కాళహస్తి.. తన 22 ఏళ్ల కుమార్తె ప్రేమ వివాహం చేసుకుందన్న మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. పరువు పోయిందన్న బాధతో జూన్ 30న ఎలుకల మందు తాగిన ఆయన, మెరుగైన చికిత్స కోసం గుంటూరు జీజీహెచ్‌లో చేరి.. మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి కుమారుడు రాధాకృష్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ, పెన్ పవర్, జులై, 07, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని.. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను సానుకూల దృక్పథంతో పరిశీలించి ప్రభుత్వానికి నివేదించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లకు సంబంధించిన పలు సమస్యలు, డిమాండ్లపై ఏపీ జే ఏ సి జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు జే ఏ సి నాయకులు మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశను కలెక్టరేట్‌లో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జే ఏ సి జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) నియామకం, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించడం, హెల్త్ కార్డుల అమలు, సరెండర్ లీవ్, డీఏ, పీఆర్సీ బకాయిల విడుదల, సీపీఎస్‌కు బదులుగా ఓపీఎస్ అమలు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, పెన్షనర్ల బకాయిల చెల్లింపు, అదనపు క్వాంటం పెన్షన్ పునరుద్ధరణ తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై కొంత మేరకు సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని ఉద్యోగులకు సంబంధించి 27 వేల కోట్ల బకాయిలు చెల్లించడం జరిగిందని మెమో-57 ప్రకారం 2004కు ముందు నోటిఫికేషన్ పొందిన పోస్టులపై నియమితులైన సుమారు 11 వేల మంది ఉద్యోగులకు సీపీఎస్ స్థానంలో ఓపీఎస్ అమలు , ప్రభుత్వ రంగ సంస్థలు, గురుకుల విద్యాసంస్థలు, సొసైటీలలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం ఉద్యోగులకు ఎంతో మేలు చేసిన నిర్ణయమని పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతూ తమ వినతులను వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి



తన పరిధి లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన అంశాలను పరిశీలించి సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు, విధానాలకు అనుగుణంగా వినతులను పరిశీలనకు పంపిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలు ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు కలసి కృషి చేద్దామని అన్నారు కలెక్టర్ లక్ష్మీశను కలిసిన వారిలో జిల్లా జేఏసీ ఛైర్మన్ డి.సత్యనారాయణరెడ్డి, సెక్రటరీ సయ్యద్ ఖాసిం, కో ఛైర్మన్ పి.రమేష్, వైస్ ఛైర్మన్ జి.నారాయణరావు, స్టేట్ సెక్రటరీ ఎం.డి.జానీపాషా, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి.రామకృష్ణ, కోశాధికారి బి.సతీష్ కుమార్, జాయింట్ సెక్రెటరీ సుందరయ్య, విష్ణువర్ధన్ రావు, క్షమా బేగం, ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు వీవీ ప్రసాద్, నగర శాఖ కో-ఛైర్మన్ ఎస్‌కే నజురుద్దీన్, డిఎస్ఎన్ శ్రీనివాస్, కాశీం సాహెబ్, కె.శివ శంకర్, సిహెచ్ శ్రీదేవి, బీవీ.రమణ, వి.సాయిరాం, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ క్షమాపణ చెప్పాలి: ఎమ్మెల్యే కోటంరెడ్డి

నెల్లూరు:పెన్ పవర్, జూలై7 జోసఫ్ రావణ్ వంటి వ్యక్తిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమర్థించడం దుర్మార్గమని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి విమర్శించారు. దేవుళ్లు, పీఠాధిపతులపై జోసఫ్ రావణ్ తీవ్ర వ్యాఖ్యలు చేసినా జగన్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. జోసఫ్ రావణ్‌ను ఎందుకు సమర్థిస్తున్నారని నిలదీశారు. దేవుడిని నమ్మడం, నమ్మకపోవడం వ్యక్తిగత విషయమని, కానీ ఎవరికీ మత విశ్వాసాలను అవమానించే హక్కు లేదన్నారు.

జోసఫ్ రావణ్‌పై నమోదైన కేసులను న్యాయస్థానాలే తేల్చాలని, అలాంటి కేసులు పెట్టడం తప్పని ఎలా చెబుతారని జగన్‌ను ప్రశ్నించారు. జోసఫ్ రావణ్‌ను జగన్ సమర్థించడం దురదృష్టకరమని వ్యాఖ్యానించిన కోటంరెడ్డి, వైసీపీ అధ్యక్షుడిగా జగన్.. భారతీయులకు, అన్ని మతాల ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, గతంలో వైఎస్ భారతిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకున్న విషయాన్ని ప్రస్తావించిన ఆయన, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కూడా జోసఫ్ రావణ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే కోటంరెడ్డి వివరించారు.

# హెచ్ పి వి వ్యాక్సిన్ 100% పూర్తి చేయాలి



పెదకూరపాడు పెన్ పవర్, జూలై7 75 తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్వో పద్మావతి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. 14 సంవత్సరాల లోపు బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు అందించే హెచ్ పి వి వ్యాక్సిన్ 100% పూర్తి చేయాలని ఆమె అన్నారు. హాస్పటలలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. మాతా శిశు సంక్షేమ సేవలను ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. పీహెచ్సీలో జరిగే ఆరోగ్య సేవల గురించి డాక్టర్ వలిగొండ రెడ్డి డిప్యూటీ డిఎంహెచ్వో కి వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

# యువత ఉద్యోగాలకు ఏపీ కేంద్రబిందువు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, పెన్ పవర్, జులై, 07, రాష్ట్రంలో యువతకు ఉజ్వల భవిష్యత్తు అందించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో పారిశ్రామిక విప్లవానికి నాంది పలుకుతున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ఏపీలో భారీగా పరిశ్రమల స్థాపనకు పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) ఆమోదం తెలపడంపై ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. 9,076 కోట్ల రూపాయల పెట్టుబడులతో 11 ప్రాజెక్టులకు ఆమోదం లభించడం ద్వారా 10,531 ఉద్యోగ అవకాశాలు రానున్నాయని చెప్పారు. ఇది ఆంధ్రప్రదేశ్ లో యువతకు సువర్ణ అవకాశమని, మంచి స్కిల్స్ ఉన్న వారికి ఏపీని ఉద్యోగాలకు కేంద్రంగా మారుస్తున్నారని అన్నారు. మరో వైపు దక్షిణకొరియా పర్యటనలో ఉన్న మంత్రి నారా లోకేశ్ దిగ్గజ సంస్థలతో భేటీ అయ్యారని తెలిపారు. హ్యూందాయ్ మోబిస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, శాంసంగ్ వంటి కంపెనీతో చర్చలు నిర్వహిస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో చెప్పుల తయారీ వంటి కంపెనీలను సైతం రాష్ట్రం నుంచి తరిమికొట్టారని మండిపడ్డారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలంటేనే భయం కలిగేలా పాలన సాగించారన్నారు. దీంతో అనేక మంది యువత ఉద్యోగావకాశాలను కోల్పోయారని, వైసీపీది దుర్మార్గపు పాలన అని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, క్వాంటమ్ వ్యాలీ, గూగుల్ వంటి పెద్ద పెద్ద సంస్థలు తరలివచ్చాయని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాబ్ మేళా ద్వారా యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో



విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచించాలని సూచించారు. అప్పుడే ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉంటాయన్నారు.

# వరవడిన భక్తులకు ఉచిత అన్న ప్రసాదం





కోవూరు పెన్ పవర్, జూలై7 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం రామతీర్థం లో వెలసిన కామాక్షి దేవి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 2 వ రోజు వరబడిన భక్తులకు ఉచిత అన్న ప్రసాదం చేయనున్నట్లు దాతలు నాటారు వెంకయ్య తెలిపారు గత కొన్ని సంవత్సరాలుగా తాము ఈ సేవను చేస్తున్నామని ఈ సంవత్సరం కూడా వరవడిన భక్తులకు 10 రోజులపాటు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం సాయంత్రం భోజనాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అలాగే వారికి అన్ని మౌలిక వసతులను కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు ఇందుకుగాను అశోక్ పి శ్రీనివాసులు కె శ్రీనివాసులు ఎన్ జితేంద్ర కె నరేష్ మణి పోలయ్య అర్చన ఎం వెంకయ్య సుబ్రహ్మణ్యం తదితరులు సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు సహాయం ఎవరైనా చెయ్యాలనుకుంటే దాతలు ఉంటే నాటారు వెంకయ్య ను సంప్రదించండి ఫోన్ నెంబర్లు 9440988952 9515448952

# బిజెపి మండల కమిటీ సమావేశం



అలవరం పెన్ పవర్, జూలై7 మండలం లోని మొగళ్ళమూరు గ్రామంలో మండల అధ్యక్షుడు కట్టా నారాయణమూర్తి అధ్యక్షతన మండల ఇన్చార్జి మోకా వెంకట సుబ్బారావు గారి ఆధ్వర్యంలో ఈ మండల సమావేశం నిర్వహించడం జరిగింది. గౌరవ ఆహ్వానితులుగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు అడపా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు 100 శాతంలో 90 శాతం కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్నాయని ప్రజా ఉపయోగకరమైన సీసీ రోడ్లు గాని ఆర్ అండ్ బి రోడ్లు గాని పేదవాని సొంతింటి కలను నెరవేర్చే విధంగా రాష్ట్రానికి నాలుగు లక్షల పైగా ఇంటిని మంజూరు చేయడం కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ పై ఉన్న అభివృద్ధికి ప్రతీక కనుక కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని,సర్ లో ఉన్న అనుమానాలను అధికారుల వద్ద నివృత్తి చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకర సాయి జిల్లా కార్యదర్శి రేకడి సత్యనారాయణ వర్మ అన్నవరం మండల ప్రధాన కార్యదర్శిలు అంగాని ధనుంజయ వర్మ,కట్టా అనిల్ కార్యదర్శులు బాలం నాగ సత్యవతి చిట్టూరి కుమారి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కట్టా జనార్ధన్, మొల్లేటి రాంకుమార్, ఏకుల దుర్గ నాగరాజు చెల్లిబోయిన బాలమహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా గంటా గోపి ఎన్నిక.



పెదకూరపాడు పెన్ పవర్, జూలై7 రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామానికి చెందిన గంటా గోపిని ఎంపిక చేసినట్లు జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ నిన్న ఉత్తర్వులు విడుదల చేయడం జరిగింది, ఈ సందర్భంగా పెదకూరపాడు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో గంటా గోపి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్కి జరిగిన ఎన్నికలలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా షేక్ అబ్దుల్ రహీం, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా షేక్ షరీఫ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ముప్పరఉదయ శంకర్, పెదకూరపాడు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా మల్లెల సతీష్ ఎన్నికయ్యారని తెలియజేశారు, మా మీద నమ్మకం ఉంచి ఎంపిక చేసినందుకు జాతీయ రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు, పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తామని తెలియజేశారు, తదనంతరం పేపర్ లీకులు అరికట్టాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, ఎన్ టి ఏ ని పూర్తిగా ప్రక్షాళన చేయాలని, పలు డిమాండ్లతో ఏఐసిసి ఇచ్చినటువంటి పిలుపుమేరకు విద్యార్థి గర్జన అనేటువంటి కరపత్రాలను విడుదల చేశారు,

# భక్తిశ్రద్ధలతో శిడిమాను మహోత్సవ వేడుకలు...

## ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చిన ఇంద్రపల్లి ముత్యాలమ్మ..

రెంటచింతల పెన్ పవర్, జూలై7 మండలంలోని తుమ్మూరు కోట గ్రామంలో 5 రోజులుగా నిర్వహిస్తున్న ఇంద్రపల్లి ముత్యాలమ్మ జాతరలో భాగంగా మంగళవారం శిడిమాను మహోత్సవంను గ్రామస్తులు భక్తిశ్రద్ధల తో ఎంతో ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నేతృత్వంలో గ్రామ దేవతైన ఇంద్ర పల్లి ముత్యాలమ్మకు వివిధ అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ జాతరను పూర్వం నుంచి ఒక అచారంగా 3 రోజుల పాటు గ్రామంలోని కులమాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు జరుపుకోవడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఇంద్రపల్లి ముత్యాలమ్మ ఆలయం వద్ద నుంచి శిడిమానుతో మేళతాళాలతో చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా గులాం చల్లుకుంటూ ఉల్లాసంగా.... ఉత్సాహంగా గ్రామోత్సవాన్ని రంగరంగ వైభంగా నిర్వహించారు. ఆలయాన్ని రంగు రంగు విద్యుత్ తోరనాలతో అందంగా అలంకరించారు. అనాధిగా 2 సం.లకు ఒకసారి ఇంద్రపల్లి ముత్యాలమ్మ జాతరను గ్రామంలో నిర్వహించడం

జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఆలయ చైర్మన్ పోట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతరలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఎస్ ఐ సీహెచ్ నాగార్జున నేతృత్వంలో 20 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తును ఏర్పాటుచేసి పర్యవేక్షించారు. బుధవారం అమ్మవారికి బోనాలు



సమర్పించడం, గురువారం కుంకుమ బండ్లుతో గ్రామోత్సవం, శుక్రవారం సిడి గుచ్చుట, 9 వ రోజు శనివారం పావనం ముగింపుతో ఈ జాతర వేడుకలు ముగుస్తాయని చైర్మన్ తెలిపారు.

# వింజమూరులో ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ 62వ జయంతి వేడుకలు





పెన్ పవర్ ప్రతినిధి వింజమూరు, ఏప్రిల్ 2026: పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వింజమూరు టౌన్‌లో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు మందకృష్ణ మాదిగ 62వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎం.ఎస్.పి మండల ఇన్‌చార్జి గోచిపాతల ఆనంద్ రావు మాదిగ ఆధ్వర్యంలో బంగ్లా సెంటర్, అశోక్ నగర్, ఊటుకూరు, తక్కెళ్లపాడు గ్రామాల్లో ఈ వేడుకలు జరిగాయి. ముందుగా డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ డిఎంహెచ్వో డా. మాసీలామణి, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1994లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మందితో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు దేశ ప్రధానిని కూడా కదిలించే స్థాయికి ఎదిగిందంటే అది మందకృష్ణ మాదిగ నిరంతర పోరాట ఫలితమేనని అన్నారు. ాజ వర్గీకరణ ద్వారా 59 కులాలకు న్యాయం చేకూర్చిన గొప్ప నేత మందకృష్ణ మాదిగ అని కొనియాడారు. జయంతి సందర్భంగా 10వ తరగతిలో ఉత్తీర్ణులైన ఐదుగురు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీటీసీ రొద్ద కొండయ్య, టీడీపీ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు గంగపట్ల వెంగయ్య మాట్లాడుతూ, భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టి, బిసి లను కలుపుకొని మహాజన రాజ్యాధికారం సాధన కోసం మాదిగలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొలబంటి సుధాకర్ మాదిగ, నాయకులు అంకి పెద్దయ్య, గంగపట్ల నాగరాజు, వెంగళరావు, అంకి వెంకటేష్, నాగేష్, శ్యాముల్, జార్జ్, ఆదయ్య, పెంచలరావు, రాజీవ్, రాకేష్, ప్రసన్న, మధన్, నవీన కిశోర్, పవన్, మహేష్, మధు వెంగళప్రసాద్ తో పాటు మాదిగ పెద్దలు, యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి: ఎస్పీ

విజయనగరం దాసన్నపేట, పెన్ పవర్, జూలై7 యువత క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవ ర్చుకోవాలని ఎస్పీ దామోదర్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరావతి చాంపియ న్‌షిప్-2026 పోస్టర్‌ను ఎస్పీ దామోదర్ జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకు పరిమితం కాకుండా క్రీడల వైపు అడుగులు వేయాలన్నారు. ఈనెల 15 నుంచి 25 వరకూ నియోజకవర్గ స్థాయిలో, జూలై 26 నుంచి ఆగస్టు-10 వరకూ జిల్లా స్థాయిలో, ఆగస్టు 20 నుంచి 25వరకూ రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తామ ని తెలిపారు. ఈ పోటీల్లో బ్యాడ్మింటన్, బాక్సింగ్, బా స్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్, యోగా వంటి క్రీడలు నిర్వహిస్తారన్నారు. 12 క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరి చిన క్రీడాకారులకు రూ.90వేల నగదు బహుమతిని అందజేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, స్కూల్ గే మ్స్ ఫేడరేషన్ జిల్లా కార్యదర్శులు కె.వేణుగోపాల్, విజ యలక్ష్మి, బాక్సింగ్ కోచ్ బి.ఈశ్వరరావులు పాల్గొన్నారు.

# నాయుడుపేటలో రైతు బజార్ నిర్మాణానికి స్థల సేకరణ



నాయుడుపేట, పెన్ పవర్, జూలై 7 నాయుడుపేట పట్టణంలో రైతు బజార్ నిర్మించేందుకు అవసరమైన స్థలాన్ని స్థానిక వ్యవసాయ అగ్రికల్చర్ మార్కెట్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. మంగళవారం స్థానిక ఏఎంసీ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ ఏఎంసీ అభివృద్ధికి పాలక మండల సభ్యులు,అధికారులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. అనంతరం ఏఎంసి ఆవరణలో రైతు బజార్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కిలారి గోపాలకృష్ణ,డైరెక్టర్లు దార అంకయ్య,సంచి కృష్ణయ్య యాదవ్,గోను బాబు,బైనా సుబ్రహ్మణ్యం రెడ్డి,పాలూరు భాస్కర్,గిండి సతీష్,సిహెచ్ వేణయ్య,కామిరెడ్డి కేశవరెడ్డి,గ్రేడ్ వన్ కార్యదర్శి జి ఎస్ ప్రసాద్, సహాయ కార్యదర్శి వి వెంకటేశ్వర్లు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెస్ క్రీడాకారుడు వియాన్ కృష్ణ అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించాలి


## నాయుడుపేట ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్





నాయుడుపేట, పెన్ పవర్, జూలై 7 39వ నేషనల్ అండర్ 7 ఓపెన్ సచెస్ ఛాంపియన్షిప్ -2026 పోటీల్లో 7.5/9 పాయింట్లతో జాతీయస్థాయిలో 4వ స్థానం సాధించిన సరస్వతి మహావిద్యాలయ విద్యార్థి కాటూరు వియాన్ కృష్ణ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని నాయుడుపేట ఏఎంసీ చైర్మన్, జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. నాయుడుపేట సరస్వతి మహావిద్యాలయ లో మంగళవారం సమస్త్ర స్పోర్ట్స్,ఆర్ ఓ ఐ సెస్ అకాడమీల ఆధ్వర్యంలో జాతీయ సేస్ క్రీడాకారుడు కాటూరు వియాన్ కృష్ణ కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ సెస్ క్రీడాకారుడు వియాన్ కృష్ణకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో జాతీయస్థాయి సెస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి, నాలుగో స్థానం సాధించిన వియాన్ కృష్ణ భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు, చెస్ క్రీడాకారుడు వియాన్ కృష్ణ ను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యం తోపాటు కోచ్ తదితరులను అభినందించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం వారు ఏఎంసీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ కు శాలవా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమస్త్ర స్పోర్ట్స్, ఆర్ఓఐ చెస్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్, హెడ్ కోచ్ కామిరెడ్డి మహేంద్ర, సరస్వతి మహావిద్యాలయ పాఠశాల ప్రిన్సిపాల్ తోట విజయ ప్రియ, ఏఎంసీ డైరెక్టర్ కామిరెడ్డి కేశవరెడ్డి, సెస్ క్రీడాకారుడు వియాన్ కృష్ణ తల్లిదండ్రులు డాక్టర్ కార్తీక్,డాక్టర్ ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్‌లో నూతన మేనేజర్ పరంధామయ్య



గుడిబండ, (పెన్ పవర్) జూలై 7: గుడిబండ మండల పరిధిలోని మొరుబగళ్ లో యూనియన్ బ్యాంక్ శాఖకు పరంధామయ్య కే. మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల నుండి బదిలీపై వచ్చిన ఆయన, బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆధునిక బ్యాంకింగ్ సౌకర్యాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రుణాలు, డిపాజిట్‌లు, డిజిటల్ బ్యాంకింగ్ వంటి సేవలను స్థానిక ఖాతాదారులకు మరింత చేరువ చేయనున్నట్లు ఆయన వివరించారు. “ప్రతి ఖాతాదారునికి వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు మేము కట్టుబడి ఉన్నాము” అని పరంధామయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కొత్త మేనేజర్ కార్యక్రమాలను స్వాగతిస్తూ, బ్యాంక్ సేవలు మరింత సులభతరం అవుతాయని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఇది ఒక కొత్త ఊపునిస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# టీడీపీ వ్యాఖ్యలను ఖండించిన వైఎస్సార్‌సీపీ నాయకులు

## ప్రజా సమస్యలపై కూటమి ప్రభుత్వ వైఫల్యం -- వైకాపా మండల సమావేశం



గుడిబండ,( పెన్ పవర్), జూలై 7: గుడిబండ మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమైందని, ప్రజల దృష్టి మళ్లించేందుకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రకాష్‌రెడ్డిని ఫ్యాక్షనిస్ట్‌గా చిత్రీకరించడం సరికాదని, గతంలో జరిగిన సంఘటనలను ప్రజలు మరచిపోలేదని అన్నారు. మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలక్కప్పపై టీడీపీ నాయకులు చేస్తున్న విమర్శలను తీవ్రంగా ఖండించారు. మండలంలోని 63 గ్రామాల్లో వందల సంఖ్యలో బెల్ట్ షాపులు కొనసాగుతున్నప్పటికీ వాటిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని, వృద్ధాప్య వికలాంగులకు పెన్షన్ ఇవ్వడంలో కూడా ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి మాట్లాడుతూ, గుడిబండ పశువుల సంత మార్కెట్‌లో వేలం అనంతరం సిండికేట్ చేసిన వారితో ప్రతి శాతానికి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారని తెలిపారు. పంచాయతీ నిబంధనల ప్రకారం పశువుకు రూ.80 మాత్రమే వసూలు చేయాల్సి ఉండగా, రూ.100 చొప్పున వసూలు చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు రంగధామప్ప మాట్లాడుతూ, దేవరహట్టి టీడీపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని, వార్డ్ మెంబర్‌గా గెలవలేని వారు మా సమన్వయకర్త ఈరలక్కప్పపై మాట్లాడే అర్హత లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కన్వీనర్ నాగేంద్రప్ప, మాజీ డీలర్ నాగరాజ్, జిల్లా బీసీ సెల్ కుమార్, జగదీష్ యాదవ్, సోషల్ మీడియా కన్వీనర్ రామచంద్ర, నటరాజ్, నాయకులు పురుషోత్తం, గిరిధర్, మాజీ ఎంపీటీసీ కెంచప్ప, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# మడకశిర కోర్టులో వనమహోత్సవం

## జూనియర్ సివిల్ జడ్జ్ నేతృత్వంలో చెట్ల నాటకం



మడకశిర, (పెన్ పవర్) జూలై 7: వనమహోత్సవం భాగంగా మడకశిర జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఆవరణలో మంగళవారం చెట్ల నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ అశోక్ కుమార్ పాల్గొని పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంత ముఖ్యమో వివరించారు. ఆయన మాట్లాడుతూ, చెట్లు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణం అందించవచ్చని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక చెట్టును నాటాలని సూచించారు. ఈ సందర్భంగా మడకశిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు అశ్వత్ నారాయణ, న్యాయవాదులు బాబు నాయక్, నటరాజు, వెంకటేశు, ఎస్పీ గోపీనాథ్ మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. కోర్టు ఆవరణలో పచ్చదనం పెంపొందించడమే కాకుండా, ప్రజలకు పర్యావరణంపై అవగాహన కలిగించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు మరియు అధికారులు మాట్లాడుతూ, వనమహోత్సవం ఒక్కరోజు కార్యక్రమం కాకుండా, ప్రతి రోజూ మన జీవితంలో భాగం కావాలని, చెట్ల సంరక్షణకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కోర్టు ఆవరణలో నాటిన మొక్కలు భవిష్యత్తులో పచ్చని వాతావరణాన్ని అందిస్తాయని, ఈ కార్యక్రమం స్థానిక ప్రజలకు స్ఫూర్తిదాయకమని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే తొలి లక్ష్యం

## కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మంగళవారం నెల్లూరులోని వీపీఆర్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు.







నెల్లూరు పెన్ పవర్ జులై 7. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వినతిని పరిశీలించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో వెంటనే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా, ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ప్రజా సంక్షేమం, ప్రజల సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే కూటమి ప్రభుత్వ తొలి లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు

# గుడ్ మార్నింగ్ పెళ్లకూరు

## అందరూ బాగున్నారా! ఆప్యాయత పలకరింపుతో రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ కార్యదర్శి,కె.ఎస్. ఆర్...





పెళ్ళకూరు, పెన్ పవర్, జూలై 7 రాష్ట్ర వైయస్సార్ పార్టీ కార్యదర్శి, మాజీ నెల్లూరు సెంట్రల్ బ్యాంక్ చైర్మన్, పెళ్లకూరు మండల వైయస్సార్ పార్టీ మూల విరాటుడు కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి వినూత్న కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టారు. ప్రజలతో మమేకమై, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే దిశగా ఆయన పెళ్లకూరు మండలంలో “ గుడ్ మార్నింగ్ పెళ్లకూరు కార్యక్రమంలో భాగంగా ప్రజల కష్ట సుఖాలతో పాటు, గ్రామ సమస్యలను తెలుసుకునేందుకు మంగళవారం మండల కేంద్రంలోని దళిత వాడలో పర్యటించారు. ఆయనకు ప్రజలు పలకరిస్తూ, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రజలతో మమేకమౌతూ వారి సాధక బాధలు తెలుసుకుంటూ, గృహ దర్శనాలు చేపట్టారు. పాలనలో పార్టీ లేకున్నా! ప్రజల సమస్యల పరిష్కారమే మా ఉద్దేశం అనే దిశగా సమస్యల కోసం పోరాడుతామన్నారు. ఏ కష్టం వచ్చినా! అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. ఏ కష్టం వచ్చినా, పరిష్కారం గాని సమస్యలు ఉన్న నాకు నేరుగా తెలియజేయచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిక్కెట్ సరిపడా చిల్లర ఇస్తేనే బస్సు ఎక్కండి డ్రైవర్ ప్రయాణికులపై హుకుం




నాయుడుపేట,పెన్ పవర్, జూలై 7 కూటమి ప్రభుత్వం ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించి ఉచిత బస్సు పథకం అమలు చేయడంతో రాష్ట్ర ప్రజలు కొంత ఆర్థిక భారం నుండి ఉపశమనం పొందారు. అయితే కొందరు ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులపై దురుసుగా ప్రవర్తించడం వంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రయాణికుల నుండి ఆర్టీసీకి ఆదాయం వస్తే నాకేం.. రాకుంటే నాకేమీ నా నెలసరి జీతం వస్తుంది అన్న ధోరణిలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రయాణికుల ఎడల వారి దురుసుతనాన్ని చూపిస్తూ ప్రయాణికులను అగౌరవపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారు. ఇందుకు ని దర్శనంగానే మంగళవారం నెల్లూరు ఆర్టీసీ డిపో-1 కు చెందిన నెల్లూరు-చెన్నై సర్వీస్నూజూ-36 0860 డ్రైవర్ నాయుడుపేట బస్టాండులో సాయంత్రం 6 గంటల పైన సూళ్లూరుపేటకు వెళ్లాల్సిన ప్రయాణికుల ఎడల దురుసుతనంగా ప్రవర్తించడమే కాకుండా సూళ్లూరుపేటకు వెళ్లాలా టికెట్టు చార్జి స్కానర్ ద్వారా స్వీకరించకపోవడంతో సరే పడ చిల్లర ఉంటేనే బస్సు ఎక్కండి లేదంటే ఇంటికి పోండి అంటూ హుకుం జారీ చేసినట్లు ప్రవర్తించడంతో ప్రయాణికులు గొడవకు దిగకుండా దిగి వెళ్ళిపోయారు. ప్రభుత్వ సంస్థలు ప్రజల కోసం పనిచేస్తూ ప్రభుత్వం నుండి జీతం పొందుతూ ప్రజలపైనే తిరుగుబాటు వంటి ప్రవర్తన చేయడం ఏమిటని కొందరు ప్రయాణికులు ప్రశ్నించారు. సహనం, ఓర్పు లేని ఇలాంటి ఆర్టీసీ సిబ్బందితో ప్రజలు ఆవేశానికి గురై ఘర్షణలకు కూడా దారి తీసే అవకాశాలు ఉన్నాయి. సంబంధిత ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్ ఎం తో పాటు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా, ఘర్షణ లాంటి సంఘటనలకు దారి తీయకుండా డ్రైవర్ పనితీరుపై క్రమశిక్షణ చర్యలు చేపట్టి ప్రయాణికులకు ఆర్టీసీ నుండి మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికుల అభిప్రాయపడుతున్నారు.

# నేడే అమరాపురంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

## ఈరలకప్ప, హాలుకూరు కాంతరాజు ముఖ్య అతిథులు
## పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరు

అమరాపురం, (పెన్ పవర్) జూలై 7: అమరాపురం మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజానేత డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమం నేడే (బుధవారం) ఉదయం 9.30 గంటలకు అమరాపురంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద నిర్వహించబడుతుంది. ఈ వేడుకకు నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.ఎల్. ఈరలకప్ప, రాయలసీమ ఎత్తిపోతల పథకం మరియు గ్రేటర్ రాయలసీమ సాధన టాస్క్ ఫోర్స్ కోఆర్డినేటర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హాలుకూరు కాంతరాజు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది. కార్యక్రమంలో పాల్గొనే వారికి భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేయబడింది.




# పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి,స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

నాయుడుపేట, పెన్ పవర్, జూలై 7 తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,బూత్ ఇన్చార్జిలు,క్లస్టర్ ఇన్చార్జిలు, పిఎసిఎస్ చైర్మన్లు,డైరెక్టర్లు,బి ఎల్ ఏ లు తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పిలుపునిచ్చారు. మంగళవారం నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్లో జరిగిన మండల తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు పని చేయాలన్నారు. రెండువేల పాలనలో ఓటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలియజేశారు.గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను అన్యాయాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేయాలని సూచించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా పనిచేసే తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురువేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామిరెడ్డి అశోక్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సిట్టేటి చెంచయ్య క్లస్టర్ ఇంచార్జి పాలేల



అంకయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి,పరస రాజా పేరంశెట్టి శ్రీరాంప్రసాద్, గోను బాబు,కరుణాకర్ రెడ్డి,కాపులూరు చక్రపాణి,బల్లి ముత్యాలయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

# రైతుల ఆత్మహత్యలు -- కూటమి ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనం-శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరసింహారావు.

గుంటూరు పెన్ పవర్,జూలై07 గుంటూరు శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రములో గత కొంతకాలంగా అప్పుల బాధలతో రైతులు ఆత్మహత్యలు, రైతుల యొక్క సమస్యలు పెరిగిపోయాయి. రైతు కుటుంబాలు ఒకవైపు ఆర్థికంగా కుప్పకూలిపోతుంటే, మరోవైపు ప్రభుత్వం మాత్రం సమస్యలను గాలికొదిలేసి ప్రచారాలకే పరిమితమవుతోంది. రైతుల ప్రాణాలు పోతున్నా స్పందించని ప్రభుత్వ వైఖరి బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అధ్యక్షుడు వినోదుల నరసింహ రావు కూటమి ప్రభుత్వం పై ఆగ్రహం వెల్లడించారు.అన్నం పెట్టే రైతు ఈ రోజు అప్పుల బాధతో ఉరి వేసుకుంటున్నాడు. పంట పండించిన రైతు గిట్టుబాటు ధర లేక రోడ్డునా పడుతున్నాడు. వర్షాలు లేకపోయినా రైతే నష్టపోతున్నాడు... వర్షాలు ఎక్కువైనా రైతే నష్టపోతున్నాడు. కానీ ప్రభుత్వం మాత్రం రైతుల సమస్యలను గాలికి వదిలేసిందని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు ఆవేదన వ్యక్తంచేశారు..రైతుల సమస్యలు రోజురోజుకూ పెనుభారంగా మారుతున్నాయి. సాగునీటి సమస్య వలన పంటలు ఎండుతున్నాయి, పెరిగిన పెట్టుబడి ఖర్చులు తో పంట దిగుబడులు తగ్గుతున్నాయి, పంటలకు సరైన ధర లేకపోవడం వలన రైతులు అప్పుల పాలవుతున్నారు, ప్రభుత్వం సరైన సమయంలో పరిహారం అందకపోవడం రైతులు దిక్కుతో చని స్థితిలో ఉన్నారు.ఎన్నికల సమయంలో రైతులకు ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి నాయకులు , అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా మర్చిపోయారు. రైతు సంక్షేమం గురించి ఒట్టి మాటలు చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో రైతన్న పరిస్థితి దారుణంగా ఉంది. రైతు చనిపోతే కేవలం ఒక వ్యక్తి మరణించడు. ఆ రైతు కుటుంబం మొత్తం అనాథ అవుతుంది. పిల్లల భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని ఆ కుటుంబాలను తక్షణమే ప్రభుత్వము ఆదుకోవాలి. అన్నదాతల ప్రాణాలు కాపాడాల్సిన పరిస్థితిలో ప్రభుత్వం రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం వల్ల రాష్ట్రం లో ఆత్మహత్యల సంఖ్య పెరుగుతోందనే ఆందోళన ప్రజల్లో వ్యక్తమవుతోందని కావున కుటమి ప్రభుత్వం తక్షణమే ఆత్మహత్య చేసుకున్న చిన్న సన్నకారు రైతు కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఒక్కరైతు కూడా ఆత్మహత్య చేసుకోకుండా ఉండే పరిస్థితులను కల్పించడం ప్రభుత్వ బాధ్యత. రైతుల ప్రాణాలు రాజకీయాలకు అతీతం. రైతాంగం ఎదుర్కొంటున్న ఈ సంక్షోభంపై తక్షణ చర్యలు తీసుకోవాలని శివసేన పార్టీ తరుపున మేము గట్టిగా కోరుతున్నామని వినోదుల నరసింహారావు తెలియజేశారు. ఇప్పటికే పలు మార్లు రైతుల ఆత్మహత్యలు, రైతుల సమస్యల గురించి తమరు దృష్టికి తీసుకువచ్చామన్నారు. ఈరోజు మనం చాలా బాధాకరమైన అంశంపై మాట్లాడుతున్నాం. దేశానికి అన్నం పెట్టే రైతన్న తన ప్రాణాన్ని తానే తీసుకోవాల్సిన పరిస్థితి



రావడం కంటే దురదృష్టకరం మరొకటి లేదు. రైతు పంట పండిస్తే దేశం బతుకుతుంది. కానీ నేడు రైతు బతుకే ప్రశ్నార్థకంగా మారిందని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు కన్నీటి పర్యంతం అయ్యారు. ఈ సందర్భంగా పత్రిక విలేకర్ల ద్వారా ప్రభుత్వానికి మా డిమాండ్లు స్పష్టంగా తెలియజేస్తున్నామన్నారు.

1.ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలి.

2.పంట నష్టాలకు పూర్తి పరిహారం ఇవ్వాలి.

3 సాగునీటి సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలి.

4 రైతులు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధరలు కల్పించాలి.

5 ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలి.

6 పంట బీమా, పంట నష్టపరిహారం వెంటనే చెల్లించాలి.

7 రైతు సమస్యలపై ప్రత్యేకంగా జిల్లా మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలి.

8 ప్రభుత్వం రైతుల సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలి. రైతుల ఆత్మహత్యలను సాధారణ ఘటనలుగా చూడకూడదు. ప్రతి రైతు కుటుంబానికి న్యాయం జరగాలి. బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలి.

9 రైతుల అప్పులను పునర్వ్యవస్థీకరించాలి. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం ప్రతినిధులు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక మోతాదులో ఎరువులు వద్దు... సమతుల్యత పాటించండి

## ఏపీ-ఎయిమ్స్ యాప్ ద్వారా యూరియా, డి ఏ పి పంపిణీ





,గుంటూరు, పెన్ పవర్,జూలై07 యూరియా, డి.ఏ.పి ఎరువులను అధిక మోతాదులో వినియోగించవద్దని,సమతుల్యత పాటించాలని జిల్లా కలెక్టర్‌సి.యం.సాయికాంత్ వర్మ కోరారు. యూరియా, డి.ఏ.పి ఎరువులను ఏపీ-ఎయిమ్స్ యాప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. తుళ్లూరు మండలం పరిమి గ్రామంలో మంగళవారం రైతులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. 2026 - 27 సంవత్సరం నుండి యూరియా, డి ఏ పి ఎరువులను ఏపీ-ఎయిమ్స్ అను యాప్ ద్వారా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. గత సంవత్సరం అనుభవాల దృష్ట్యా యాప్ ను ప్రవేశ పెట్టడమే కాకుండా జూన్ 8వ తేదీ నుండి ఈ యాప్ ను రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి తీసుకువచ్చిందని చెప్పారు. అపోహలు సరిదిద్దడానికి, పంట వేసే రైతుకు మాత్రమే ఎరువుల అందడానికి, బ్లాక్ మార్కెటింగ్, హోర్డింగ్ డైవర్షన్, అధిక ధరలకు విక్రయించే పాత వ్యవస్థను కట్టడి చేయడం ఈ నూతన వ్యవస్థ ద్వారా వీలుకలుగుతుందన్నారు. ఈ నూతన విధానంలో యూరియా, డి.ఏ.పి ఎరువులు పంట వేసిన రైతులకు మాత్రమే అందాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. ఇందుకు రైతు సేవా కేంద్రాలను రెవిన్యూ గ్రామంతో అనుసంధానం చేయడం జరిగిందని, రెవిన్యూ గ్రామంలో ఉన్నరైతుల అందరి వివరాలు, 2025 ఖరీఫ్ కాలంలో వారు సాగు చేసిన పంటల వివరాలు, రైతు సేవా కేంద్రాల సిబ్బందికి సరిపోల్చు నిమిత్తం ఏపీ - ఎయిమ్స్‌యాప్ లో అందుబాటులోకి తేవడం జరిగిందని వివరించారు. ఈ విధానంలో జిల్లాలోని రైతులకు ఇప్పటికీ ఖరీఫ్ పంటకాలానికి సాగు చేసే పంటకు కావలసిన ఎరువులు వారు సాగుచేసిన పంట, విస్తీర్ణాన్ని ఆధారంగా వ్యవసాయ శాస్త్రవేత్తల ఎరువుల సిఫార్సుల అనుగుణంగా కొనుగోలు చేయవచ్చున్నారు. పంట కాలం మొత్తానికి కావలసిన ఎరువులు మూడు దఫాలుగా పంపిణీ జరుగుతుందని స్పష్టం చేశారు.

వివరాలు సరిచూసుకోండి

రైతులు ఎరువులు కొనుగోలు నిమిత్తం పంట భూమి వివరాలు, సాగు చేసే పంటల వివరాలు ఆయా రైతు సేవా కేంద్రాలలో సర్వే నెంబరు, ఖాతా నెంబరు, విస్తీర్ణం, పంట సరిగా ఉన్నట్లు రైతు సేవ కేంద్రం సహాయకుల ద్వారా సరిచూసుకోవాలని సూచించారు. రైతు సేవా కేంద్రాలలో వివరాలు తప్పుగా ఉంటే మార్పించుకొనుటకు అవకాశం ఉందని చెప్పారు. వివరాలు సరిచేసుకోకుండా యాప్ ద్వారా కొనుగోలు చేసిన తర్వాత వివరాల మార్పు సాధ్యం కాదని స్పష్టం చేశారు. సందేహాలకు, వివరాలకు స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి పూర్తి వివరాలు పొందవచ్చని, స్థానికంగా ఏర్పడే సమస్యలను రాష్ట్ర వ్యవసాయ శాఖ కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 155251కు గాని లేదా స్థానిక వ్యవసాయ అధికారిని గాని సంప్రదించవచ్చని తెలిపారు.


అనవసరమైన, అవాస్తవమైన ప్రచారాలు నమ్మవద్దు

అనవసరమైన, అవాస్తవమైన ప్రచారాలు నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. సకాలంలో ఎరువులు సక్రమంగా పంపిణీ చేయడానికి రైతులు జిల్లా యంత్రాంగానికి సహకారం అందించాలని కోరారు. స్థానిక వ్యవసాయ అధికారికి సమాచారం ఇవ్వడం ద్వారా త్వరితగతిన ఎరువులు పొందవచ్చని అన్నారు.

భూ సేకరణకు సహకరించాలి

రాజధాని భూముల కొరకు ప్రభుత్వం సేకరణ చేపడుతుందని, అందుకు రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ప్రభుత్వం న్యాయపరమైన నష్టపరిహారాన్ని అందిస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం. పద్మావతి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ టి. నరసింహా రెడ్డి,ఎ.పిఎం.ఐ.పి ఎల్. వజ్రశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో హైకోర్టు కీలక తీర్పు..




అమరావతి: పెన్ పవర్,జూలై07 రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పునిచ్చింది. నిందితుడు, సస్పెండెడ్ సీఐ నాగరాజును విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో విచారించేందుకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్(సిట్)కు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవరించింది. అలాగే విచారణ ప్రక్రియ మొత్తాన్ని వీడియోగ్రఫీ చేసి సంబంధిత కోర్టు ముందు ఉంచాలని హైకోర్టు పేర్కొంది. సాయికృష్ణ లాకప్ డెత్ కేసులో సీఐ నాగరాజు కస్టడీపై దిగువ కోర్టు ఇచ్చిన ఆదేశాలను మార్చాలని కోరుతూ ఏపీ హైకోర్టులో ఇటీవల సిట్ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై నిన్న (సోమవారం) విచారణ జరగగా..

ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును మంగళవారానికి రిజర్వ్ చేసింది. ఈ మేరకు నేడు తీర్పు వెలువరించింది. సోమవారం నాడు కేసు విచారణ సందర్భంగా ఇరువర్గాల న్యాయవాదులు పోటాపోటీగా తమ వాదనలు వినిపించారు. ఏపీ ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కీలక విషయాలను కోర్టు దృష్టికి తెచ్చారు. విజయవాడ కోర్టు విధించిన కొన్ని షరతుల కారణంగా దర్యాప్తునకు ఆటంకం కలుగుతోందని హైకోర్టుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. నిందితుడిని ప్రశ్నించేందుకు పరిమితులు ఉండటంతో దర్యాప్తు సక్రమంగా జరిగే అవకాశం లేదని పేర్కొన్నారు. నాగరాజును విచారించే సమయంలో వీడియో రికార్డింగ్‌కు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని.. అయితే ఆడియో రికార్డింగ్ వల్ల దర్యాప్తు గోప్యత దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.

కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో విచారణ వల్ల నిందితుడి హక్కులకు ఎలాంటి భంగం కలగదని ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదించారు.

# భోగాపురం విమానాశ్రయం సిద్ధం.. త్వరలో ప్రారంభం: రామ్మోహన్ నాయుడు

పెన్ పవర్,జూలై07 ఉత్తరాంధ్రలో కొత్త అభివృద్ధి చరిత్రకు నాంది పలుకుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణం పూర్తి స్థాయికి చేరుకుంది. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈరోజు విమానాశ్రయాన్ని సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన స్పష్టమైన ఆదేశాలతో జీఎంఆర్ సంస్థ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ఇప్పటికే ఎయిరోడ్రోమ్ లైసెన్స్ వచ్చేసిందని వెల్లడించారు. ప్రధాని మోదీ సమయం ఖరారు చేస్తే వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవ వేడుక ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు. 78 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైన టెర్మినల్ భవనం సంవత్సరానికి ఏకంగా నాలుగు కోట్ల మంది ప్రయాణికులకు సేవలు అందించే సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. ఉత్తరాంధ్ర సంస్కృతి, కళలు ఉట్టిపడేలా డిజైన్ చేయడంతో ఇది దేశంలోనే అత్యుత్తమ విమానాశ్రయాల్లో ఒకటిగా నిలుస్తుందని వ్యాఖ్యానించారు.